అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

ఆదివారం 22 అక్టోబర్ 2023 పేజీలు : 04

ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీసు వ్యవస్థ ఎంతో కీలకం

- అమరవీరుల త్యాగాలు మరువలేనివి - జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ,

మాట్లాడుతున్న జిల్లా ఎస్.పి. ఎస్.వి.మాధవ రెడ్డి

అమరవీరుల కుటుంబసభ్యులకు చెక్కును అందిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పి

శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీసు వ్యవస్థ ఎంతో కీలకమైందని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. శనివారం ఉదయం 07:30 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణంలో పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా ప్రారంభించారు. 10 రోజుల పాటు జరిగే ఈ వారోత్సవ వేడుకలను జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పి ఎస్.వి.మాధవరెడ్డిలు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దేశం, సమాజం కోసం పోలీసుల త్యాగాలు మరువలేనివని, దేశ రక్షణ, సమాజ భద్రత కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. 1959 అక్టోబర్ 21న లడక్ నందు అతితక్కువ సంఖ్యలో ఉండికూడా చైనీయులతో పోరాడి 10 మంది వీర జవానులు తమ ప్రాణాలను త్యాగం చేసి దురక్రమణదారులను తిప్పకొట్టారని, అప్పటి నుండి ఈ పోలీస్ సంస్మరణ వారోత్సవాలను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. ఈ క్రమంలో అనేక సంఘటనలలో విధి నిర్వహణలో ప్రాణాలొదిలిన పోలీసులందరికీ పేరుపేరునా స్మరించుకుంటూ నివాళులర్పిస్తున్నామన్నారు. అలాగే జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి నూతన శ్రీసత్యసాయి జిల్లాలో అటుపోలీసులకు, ఇటుప్రజలకు అందిస్తున్నసేవలు అమోఘమని కొనియాడారు. పోలీసులు, వారికుటుంబాలకోసం నిరంతరం పరితపిస్తూ వారికి అండగా నిలస్తున్న వైనం, పోలీసుల పట్ల ప్రజల్లో మరింతవిశ్వసనీయత పెరగడానికి చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ ప్రశంసించారు.

అమరవీరుల పోలీసు కుటుంబాలకు ప్రజలు అండగా నిలవాలి -ఎస్.పి.ఎస్.వి.మాధవ రెడ్డి :

సమాజ శ్రేయస్సు కోసం వివిధ సంఘటనలలో తమ ప్రాణాలు అడ్డు పెట్టి అసాంఘిక శక్తులను ఎదుర్కొంటూ ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులైన పోలీసు కుటుంబాలకు పోలీస్ శాఖతో పాటు ప్రజలు కూడా అండగా నిలవాలని జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి పిలుపునిచ్చారు. పోలీసుల సేవలు, త్యాగాలను గుర్తించి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి, డిజిపి రాష్ట్రంలో ప్రతి యేటా 10రోజులపాటు ఈవారోత్సవాలు నిర్వహించేలా సంకల్పించడం మరువలేమన్నారు. అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవను గడచిన 64 యేళ్ళుగా నిర్వహిస్తున్నామన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా జిల్లాలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తామని, అమరవీరులకు పేరుపేరునా స్మరించుకోవడంతో పాటు వారి సేవలను గుర్తించి ప్రజల్లోకి తీసుకెళతామన్నారు. రక్తదానం, వైద్యశిబిరాలు, ఓపెన్ హౌస్, పోలీసుల త్యాగాలు తెలియజేసే సాంస్కృతిక కార్యక్రమాలు, చిత్రాల ప్రదర్శనలు తదితర కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఆర్మీ, పారామిలటరీ, పోలీసు వ్యవస్థలు దేశ రక్షణతో పాటు సమాజంలో ప్రశాంతత నెలకొల్పడానికి కృషి చేయాలన్నారు. దేశ రక్షణలో 2022-23 సంవత్సరంలో దేశవ్యాప్తంగా 188 మంది పోలీసులు ప్రాణాలు బలిదానం ఇచ్చారని, వారిలో మన రాష్ట్రం నుండి కూడా ఒకరు ఉన్నారన్నారు. శ్రీసత్యసాయి జిల్లాపోలీస్ శాఖలో పనిచేస్తున్న రణధీర్ అనే కానిస్టేబుల్ చిన్న వయస్సులోనే విధి నిర్వహణలో శాశ్వతంగా కన్ను కోల్పోయాడన్నారు. ఇలాంటి వారి త్యాగాలు మరువకుండా స్మరించుకుంటూ ముందుకుసాగుదామన్నారు.

పోలీసు అమరవీరుల కుటుంబాలకు చెక్కులు పంపిణీ

కుటుంబ పెద్దదిక్కు కోల్పోయిఅధ్యైర పడవద్దని, మీకు అండగా పోలీస్ శాఖ ఉంటుందని కలెక్టర్, ఎస్‌పిలు పోలీస్ అమరవీరుల కుటుంబాలకు భరోసా కల్పించారు. మీ కుటుంబాల్లో ఏమైనా సమస్యలు ఉన్నా, ప్రభుత్వ ప్రయోజనాలు అందకపోయినా తమ దృష్టికి తీసుకురావాలని ఎస్‌పి తెలియజేశారు. పోలీసు అమరులైన బాబావలి, చంద్రశేఖర్, కుటుంబ సభ్యులకు కలెక్టర్, ఎస్‌పి చేతులమీదుగా చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్జి రాకేష్, అదనపు ఎస్‌పి ఎస్.విష్ణు, ఎఆర్ డిఎస్‌పి విజయ్ కుమార్, డిఎస్‌పి శ్రీలత, శ్రీనివాసులు, కంజక్షన్, పీరా, వరప్రసాద్, ఎస్‌బి సిఐ రవీంద్రారెడ్డి, ఆర్‌ఐలు టైటాస్, రాజశేఖర్ రెడ్డి, నారాయణ, ఆర్‌ఎస్‌ఐలు, డిపిఓ సిబ్బంది, పోలీస్ అమరవీరుల కుటుంబాలు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయాలలో అక్కడికక్కడే ప్రజల సమస్యలు పరిష్కారం

గ్రామ సచివాలయ ప్రారంభోత్సవంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

బెలుగుప్ప, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండల పరిధిలో కాలవపల్లి గ్రామంలో రాష్ట్రశ్రీ, శిశుసంక్షేమ శాఖ మంత్రి గ్రామ సచివాలయాన్ని ప్రారంభించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉరవకొండ ఇన్‌చార్జ్, మాజీఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి సైతం హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి పెద్దన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి మయాట్లాడుతూ.. అన్ని గ్రామాల్లో గ్రామ సచివాలయాలు, హెల్త్ సెంటర్లు, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల గ్రామాల్లో ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రోగులకు ఏడు టెస్టులను చేసి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేయడం, మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సాహసం చేసి వాలెంటీర్లను ఏర్పాటు చేసుకుని ఇంటింటికీ వెళ్లి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమస్యలకు పరిష్కారం చూపిస్తూ పెద్ద జబ్బులకు ప్రభుత్వమే ఆర్థిక భారం బరిస్తుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీలకు అనేక పదవులు ఇచ్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని తెలిపారు. అందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ నాలుగు సంవత్సల్లో ప్రజలకు ఎంతో సుపరిపాలన అందిస్తున్న ఘనత మన జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు పెద్దన్న, ఎంపిటిసి రత్నమ్మ, వైఎస్ఆర్‌సిపి మండల నాయకులు శ్రీనివాసులు, శివలింగప్ప, పురుషోత్తమ, కృష్ణారెడ్డి, తిమ్మన్న, ఫకృద్దీన్, వెంకటేషులు, వైద్యాధికారులు, ఆశావర్కర్లు, నర్సులు, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యానికి వైసీపీ ప్రభుత్వం పెద్ద పీట

- ప్రైవేట్ ఆసుపత్రులకెళ్లి డబ్బులు ఖర్చు చేసుకోవద్దు..
- చంద్రబాబు హయాంలో ఆరోగ్యశ్రీ నిర్వీర్యం
- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ

వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త బ్యూరో

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. అందుకే ఈ రెండు రంగాల్లో విప్లవాత్మక మార్పులను తీసుకొచ్చినట్లు చెప్పారు. శనివారం నగరంలోని 1వ డివిజన్‌లో వైఎస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. విద్య, వైద్యం అనేవి పేదలకు చేరువ అయినప్పుడే వారి జీవితాల్లో మార్పు వస్తుందన్నారు. విద్య, వైద్యం కోసం ఎంతో మంది ఆర్థికంగా చితికిపోయే పరిస్థితి ఉందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక అనంతపురం నియోజకవర్గంలో 9 అర్బన్ హెల్త్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చామని అన్నారు. ప్రతి కేంద్రంలో ఎంబిబిఎస్ వైద్యులను, నిపుణులైన వైద్య సిబ్బందిని నియమించాలని చెప్పారు. కార్పోరేట్ స్థాయి సదుపాయాలను కల్పించామన్నారు. రోగుల కోసం వెయిటింగ్ రూం, ప్రసూతి గది, లేబోరేటరీ, ఇలా అన్ని వసతులు కల్పించి ఏకంగా 62 రకాల వైద్య పరీక్షలను అర్బన్ హెల్త్ సెంటర్లలోనే చేస్తున్నామన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రతి పేదవాడికి కార్పోరేట్ స్థాయి వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొస్తే చంద్రబాబు అధికారంలోకి వచ్చాక 2014 నుంచి 2019 వరకు ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేశారని గుర్తు చేశారు. వైఎస్.జగన్ సీఎం అయిన తర్వాత 3 లక్షలున్న వార్షిక ఆదాయ పరిమితిని రూ.5 లక్షలకు పెంచడమే కాకుండా ప్రస్తుతం 3256 వ్యాధులకు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స అందిస్తున్నామన్నారు. గడిచిన 20 రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష కొనసాగుతోందని, ప్రతి సచివాలయం పరిధిలో వాలెంటీర్లు, సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది సర్వే చేసి ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏపిలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాలు కూడా ఆదర్శంగా తీసుకునే పరిస్థితి వచ్చిందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసమే ఈ మార్పులన్నీ చేశామని తెలియజేశారు. ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు ఖర ఉచ చేసుకోవద్దని, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నిష్ణాతులైన వైద్యులు, సిబ్బంది ఉన్నారని తెలిపారు. అవసరం అయితే ఆరోగ్యశ్రీ అనుమతి ఉన్న కార్పోరేట్ ఆసుపత్రులకు మాత్రమే వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో మేయర్ మహ్మద్ వసీం, డీఎంహెచ్ఓ దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ భాగ్యలక్ష్మి, ఈఈ నాగమోహన్, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, కార్పోరేటర్లు లాలూ, ఇసాక్, శ్రీ నివాసులు, సైఫుల్లా బేగ్ పాల్గొన్నారు.

మహిళా బిల్లు తక్షణమే అమలు చేయాలి

- సీడబ్ల్యూసీ సభ్యులు రఘువీరారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి , సమావేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

కదిరి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కదిరి పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో బిసిలకు ఉపకోట కల్పించి కుల జనగణన చేపట్టి మ హిళా రిజర్వేషన్ బిల్లును అమలుచేయాలని డిమాండ్ చేస్తూక ఆంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహజంచారు. సభకంటే ముందు స్థానిక ఆర్‌అండ్‌బి బంగ్లా నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహ్యానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే బసిలకు పెద్దపీట వేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు బిసిలకు మోసం చేస్తూ మభ్య పెడుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న మూడు పార్టీలు బిజెపికి తొత్తులుగా మారిపోయాయని ఆయన విమర్శించారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన మహిళ్యా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొప్పుల రాజు, కార్యదర్శి సిడి మయప్ప, ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, కార్యనిర్వహక అధ్యక్షులు జంగం గౌతమ్, తులసిరెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు సుధాకర్, పిసిసి ఉపాధ్యక్షులు కె.టి.శ్రీధర్, కోటా సత్యం, ప్రధాన కార్యదర్శిలు హరిప్రసాద్, పిఎస్ అహ్మద్ హుస్సేన్, బిసి రాష్ట్ర సమన్వయ కర్త నచ్చు బాలకృష్ణ యాదవ్, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కలెక్టర్, డిఆర్‌ఓలనుకలసిన కదిరి నూతన ఆర్‌డిఓ

కలెక్టర్‌కు జ్ఞాపిక అందిస్తున్న కదిరి ఆర్‌డిఓ వంశీ కృష్ణ

డిఆర్‌ఓకు పుష్పగుచ్చం అందిస్తున్న దృశ్యం →

పుట్టపర్తి, అక్టోబర్ 21, ప్రభాతవార్త

కదిరి డివిజన్ ఆర్‌డిఓగా నియమించబడ్డ వంశీ కృష్ణ జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్యలను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ మేరకు శనివారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్, డిఆర్ఓ ఛాంబర్‌లలో కలెక్టర్, డిఆర్ఓలను ప్రత్యేకంగా కలుసుకొని జ్ఞాపికలు, పుష్పగుచ్చాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్, డిఆర్ఓ బాధ్యతాయుతంగా విధులునిర్వహించి ప్రజలలో మంచిపేరు తెచ్చుకోవాలని సూచించారు.

వంగ వీటి రాధాతో పరిటాల కుటుంబం భేటీ

- వివాహ శుభాకాంక్షలు తెలపిన పరిటాల సునీత, శ్రీరామ్

పరిటాల సునీతకు స్వాగతం తెలుపుతున్న దృశ్యం, వంగవీటి రాధతో మాట్లాడుతున్న పరిటాల సునీత, శ్రీరామ్

అనంతపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త బ్యూరో

దివంగత నేత వంగవీటి మోహన్ రంగా కుమారుడు వివాహ కార్యక్రమం ఆదివారం జరగనుంది. వివాహ బంధంతో వైవాహిక జీవితంలోకి అడుగిడుతున్న వంగవీటి రాధాకృష్ణని శుక్రవారం తాడేపల్లిలోని వారి నివాసంలో మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ కలిసి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పరిటాల మద్దతుదారులు, వంగవీటి రాధా మద్దతుదారులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమమే వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్యే

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి , నూతన ఆర్‌బికె కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కొత్తచెరువు, అక్టోబర్ 21, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమమే వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని మీర్జాపురం గ్రామ సచివాలయ పరిధిలోని బంగారెచెన్నేపల్లి, కొత్తదేవరపల్లి, పాతదేవరపల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మీర్జాపురం గ్రామ సర్పంచ్ దప్పు వాయిద్యాలతో గజమాల వేసి ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. వైకాపా నేతలతో కలసి ఎమ్మెల్యే గడపగడపకు వెళుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. రానున్న 2024 ఎన్నికల్లో రెండవ సారి జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం పార్టీలు, రాజకీయాలు, వర్గాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తున్నదన్నారు. ఇంకా ఎవరైనా అర్హులైన లబ్ధిదారులు సంక్షేమపథకాలు అందకపోతే వాలంటీర్ల ద్వారా వెంటనే సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు తెలుసుకొని సంబంధిత అధికారులను సమన్వం చేసుకుంటూ ముందుకు సాగారు. అనంతరం మీర్జాపురంలో నూతనంగా నిర్మించిన హెల్త్ క్లీనిక్‌లు, రైతుభరోసా కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో మీర్జాపురం సర్పంచ్ చెన్నారెడ్డి, జిల్లా అగ్రిబోర్డు ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మాజీ సర్పంచ్ గోవింద రెడ్డి, ఎంపిపి గాయత్రి రెడ్డప్ప రెడ్డి, ఎంపిటిసి రమణారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు పోతిరెడ్డి, మాజీ సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి, కన్వీనర్ జగన్మోహన్ రుఎడ్డి, ప్రభుత్వ అధికారులు నాయకులు పాల్గొన్నారు.

చలో కదిరి కార్యక్రమానికి తరలిన రఘువీరారెడ్డి

- ఘనస్వాగతం పలికిన గోరంట్ల కాంగ్రెస్ నాయకులు

రఘువీరారెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం ←

గోరంట్ల,అక్టోబర్ 21,ప్రభాతవార్త:

చలో కదిరి కార్యక్రమానికి తరలివెళుతున్న కాంగ్రెస్ సిడబ్ల్యూసిసి మెంబర్ మాజీ మంత్రి రఘువీరారెడ్డికి గోరంట్ల బస్టాండ్‌లో కాంగ్రెస్ కన్వీనర్ నరసింహులు ఆధ్వర్యంలో శనివారం దుశ్శాలవాలతో పూలమాలలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.అదేవిధంగా ఎఐసిసి,ఎస్సీ సెల్ నేషనల్ ఛైర్మన్ కొప్పల్ రాజు,కె.టి శ్రీధర్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కన్వీనర్ నరసింహులు,మండల కన్వీనర్ బోయ లక్ష్మినారాణయ,పిసిసి ఉపాధ్యక్షులు రాజారెడ్డి,బాబు,రాము,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

హిందూపురం టౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మాట్లాడుతున్న వేణురెడ్డి

రాష్ట్రంలోని ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంతో వుండాలనేదే ప్రభుత్వ లక్ష్యమని వైసిపి హిందూపురం నియోజకవర్గం సమన్వయకర్త దీపిక భర్త వేణురెడ్డి అన్నారు. శనివారం హిందూపురం రూరల్ చలివెందులలో మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేణురెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందాలన్న ఉద్దేశ్యంతో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి శ్రీకారం చుట్టారని గర్భవతులు, బాలింతలకు ప్రజలకు వున్న అనారోగ్య సమస్యలు, అంటువ్యాధులు, ఆరోగ్యశ్రీ కంటి వెలుగు పథకం తదితర వ్యాధులపై జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అవగాహన కల్పించడం జరుగుతుందని అంతేకాకుండా పిల్లల్లో అనారోగ్య సమస్యలు సాధారణ ఆరోగ్య సమస్యలు వున్న వారికి మందులు, సలహాలు ఇచ్చి వ్యాధి నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ఇప్పటికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నోమార్పులు తీసుకరావడం జరిగిందన్నారు. ప్రజారోగ్యానికి పెద్దపీట వేయాలన్న ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకు ప్రతి ఒక్కరు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్య క్రమంలో వైసిపి మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, మధుమతి, వైసిపి మండల కన్వీనర్ రాము, సర్పంచు ఉపేంద్రరెడ్డి, ఎంపిపి రత్నమ్మ, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలవద్దకే ప్రభుత్వ వైద్యం -ఎంపిపి

బ్రహ్మసముద్రం అక్టోబర్ 21 ప్రభాతవార్త,

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి

మండలంలోని కన్నేపల్లి గ్రామ పంచాయితీలో శనివారం సర్పంచ్ ఎంపిటిసి అధ్యక్షతన జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం మన ప్రియతమనేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి భాధ్యతగా తీసుకొని క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్ళి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని వారికి తగిన వైధ్యం అందించాలన్న ఉద్దేశంతో చేపట్టిన కార్యక్రమంలో ప్రజలకు వైధ్యం అందించామని అన్నారు. అనంతరం ఎంపిడిఓ దాసానాయక్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్య క్రమంను క్షేత్రస్థాయిలో విజయవంతం చేసిన అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఐసిడియస్ సూపర్‌వైజర్ కాసీంబి మాట్లాడుతూ బాల్యవివాహాలను అరికట్టే భాధ్యత ప్రతిఒక్కరిపై వుందని అన్నారు అనంతరం బాల్యవివాహాలపై ప్రతిజ్ఞ చేయించారు ప్రతిఒక్కరూ తమతమ పిల్లలకు బాల్యవివాహాలు చేయకుండా పిల్లలు అలోచించే వయస్సు వచ్చినప్పుడు వారికి వివాహం చేస్తే వారిజీవితాలు సుఖంగా వుంటాయని అన్నారు. అనంతరం అగన్‌వాడి సిబ్బంది గర్భవతులకు తీసుకోవాల్సిన పౌష్టికాహార స్టాల్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అల్తఫ్, పంఛాయితీ కార్యదర్శి వెంకట్‌రాముడు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాజరాజేశ్వరిదేవి అలంకరణలో దుర్గాదేవి

లేపాక్షి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

శ్రీరాజరాజేశ్వరిదేవిగా దుర్గాదేవి

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం లేపాక్షి దుర్గా పాపనాగేశ్వర వీరభద్రస్వామి దేవాలయంలో వెలసిన దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా శనివారం దుర్గాదేవి అమ్మవారు శ్రీరాజరాజేశ్వరిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం దుర్గాదేవి, వీరభద్రస్వామికి ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాసులు అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. లేపాక్షి అన్నదానసత్రంలో భక్తులకు భోజన సదుపాయాన్ని కల్పించారు. ఇందులో దాదాపు 1500 మందికిపైగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ నరసింహమూర్తి, కమిటీ సభ్యులు రాంప్రసాద్, అంజన్‌రెడ్డి, రవీంద్రనాథ్, సుబ్బప్ప, వీరన్న, హనుమంతు, ఆనంద్‌రెడ్డి, జైయన్న, తదితరులు పాల్గొన్నారు.

కోడిపల్లిలో పంటకోత ప్రయోగం

లేపాక్షి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

పంటకోత ప్రయోగం నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని కోడిపల్లి గ్రామంలో ఖరీఫ్ సీజన్‌లో బోరుబావుల కింద వేసిన మొక్కజొన్న పంటకోత ప్రయోగం మండల వ్యవసాయాధికారి శ్రీలత ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ పంటకోత ప్రయోగం కార్యక్రమంలో ఎడిఎ అల్తాఫ్‌అలీఖాన్ పాల్గొన్నారు. బోరుబావుల కింద వేసిన మొక్కజొన్న పంటలు నిర్ణీత విస్తీర్ణం 0-70 సెంట్లలో 5 ఇంటు ఇటు మీటర్లలో 5.170 కిలోల దిగుబడి వచ్చింది. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ రైతులకు ప్రస్తుతం సీజన్‌లో అరుతడి పంటలను మాత్రమే వేయాలని, వరిసాగు చేయరాదన్నారు. పంట మార్పిడి పద్ధతిని పాటిస్తూ అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. రైతులు రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రీయ ఎరువుల వాడకాన్ని పెంచాలన్నారు. అప్పుడే పంటలు అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు ఎఎబి మెంబర్ శంకర్, ఎఇఒ పుష్పలత, విఎస్ఎ శ్రీనివాసులు, విఎఎ రఘు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

అగ్నికి ఆహుతైన ఇంటి బాధితులకు ఆర్థిక సాయం

పుట్టపర్తి, అక్టోబర్ 21, ప్రభాతవార్త

బాధితులకు ఆర్థిక సాయం అందిస్తున్న సామకోటి ఆదినారాయణ

బుక్కపట్నం మండల పరిధిలోని రామసాగం గ్రామంలో పెద్దన్న కుమారుడు ఎల్లప్పకు చెందిన ఇల్లు ఎలక్ట్రిల్ షార్ట్‌సర్యూట్ కారణంగా శుక్రవారం రాత్రి అగ్నికి ఆహుతి కావడంతో విషయం తెలుసుకున్న తెదేపా రాష్ట్ర కార్యదర్శి సామకోటి ఆదినారాయణ బాధితులకు రూ.5వేల ఆర్థికసాయం అందించారు. శనివారం బాధితుని స్వగ్రామానికి వెళ్ళి సంఘటనజరిగిన వివరాలను అడిగి తెలుసుకొని ఇతోదికంగా నిత్యవసర వస్తువులు అందించడంతో పాటు ఈ ఆర్థిక సాయం అందజేశారు. యువకులు మంటలు ఆర్పడానికి ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోవడంతో తీవ్ర ఆస్తినష్టం జరిగిందని తెలుసుకున్న ఆయన విద్యుత్ అధికారులతో మాట్లాడి ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందేలా చూడాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు సయ్యద్ బాషా, మాదినేని మురళీ, ఎం.దుర్గమ్మ, పెద్దన్న, ఎ.ఆదినారాయణ, నడిపి పెద్దన్న, చలపతి, కృష్ణాపురం, నాగరాజు, గ్రామస్తులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు వరం

లేపాక్షి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మాట్లాడుతున్న మండల కన్వీనర్ నారాయణస్వామి

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు ఓ వరంలాంటిదని మండల వైసిపి కన్వీనర్ నారాయణస్వామి పేర్కొన్నారు. శనివారం మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కన్వీనర్ నారాయణస్వామి, మండల ప్రత్యేక అధికారి సుదర్శన్, ఎంపిడిఓ నరసింహనాయుడు, తహశీల్దార్ బాబు, ఇఒఆర్‌డి శివన్నలు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ఇంటింటా సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సర్వే సందర్భంగా ప్రతి కుటుంబాన్ని సందర్శించి ఆ కుటుంబంలోని సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించి రోగ నిర్ధారణ చేయడం జరుగుతుందన్నారు. రోగ తీవ్రతను బట్టి కార్పోరేట్ ఆసుపత్రుల్లో వారికి చికిత్సలుచేయించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జెడ్‌పిటిసి బానాల శ్రీనివాసరెడ్డి, వ్యవసాయసలహామండలి చైర్మన్ ప్రభాకర్‌గౌడ్, వేణుగోపాల్‌రెడ్డి, శంకరప్ప, కులమతి ప్రభాకర్, శ్యాంప్రసాద్‌రెడ్డి, మంజు, డాక్టర్ రాజకుమార్, కంటి వైద్యనిపుణులు సుబ్బారావు, ఎంపిహెచ్ఓ సుబ్రమణ్యం, హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష దేశానికే ఆదర్శం.. జేసీఎస్ కన్వీనర్ సర్పంచు తీన్మార్ తిమ్మరాజు

శెట్టూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న తీన్మార్ తిమ్మరాజు

మండల పరిధిలో పెరుగుపాళ్యం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు కార్యాక్రమాన్ని ఇన్‌చార్జ్ ఎంపిడిఓ రఘురామారావు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ ఆరోగ్య భరోసా దక్కుతుందని ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో ఉన్న ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకుంటారు. ఆ తర్వాత వైద్యశిబిరాల్లో పరీక్షలు చేసి అవసరమైన వారికి మెరుగైన వైద్యాన్ని అందిస్తారు. దీని ద్వారా ఆరోగ్య సమస్యలు మరింత పెద్దవై, చికిత్సకు లొంగని దశకు చేరకుండా ముందుగానే గుర్తించి, వైద్యం అందించి, ఆరోగ్యవంతులుగా చేయడం సీఎం జగన్ చేపట్టిన ఈ కార్యక్రమం లక్ష్యం. డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకం సేవలను కూడా వివరిస్తారు. అవసరమైన వారు ఈ పథకం కింద ఉచిత వైద్య సేవలను ఏ విధంగా పొందాలో తెలియజేస్తారు. ఆరోగ్యశ్రీ సేవలను వివరిస్తూ ప్రత్యేక బ్రోచర్‌ను వాలెంటీర్లు అందజేస్తారు. ఇందులో వైద్యులు, ఇతర సిబ్బంది ప్రజలకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు ఉచితంగా అందించి మందులు కూడా ఉచితంగా ఇస్తారు. అవసరమైన వారిని సమీపంలోని పెద్ద ఆసుపత్రులకు పంపించి, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా వైద్యం అందిస్తారు అని అన్నారు. ప్రజలకు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌వేణు, కార్తిక్, తరుణ్‌సాయి, రాధారాణి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాదమ్మ, పంచాయితీ కార్యదర్శి వ్యాసరావు, డిజిటల్ అసిస్టెంట్, మహేష్, 104 సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు ఆశావర్కర్లు, వాలెంటీర్లు, స్థానిక వైఎస్ఆర్‌సిపి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నారా లోకేష్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

సర్వసభ్య సమావేశంలో టిడిపి నేతలు

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు తర్వాత తొలిసారి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆధ్వర్యంలో శనివారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్రస్థాయి సర్వసభ్య సమావేశానికి కళ్యాణదుర్గం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడు హాజరయ్యారు.

అండర్-8 మిక్స్డ్ జెండర్ హాకీ టోర్నమెంట్‌లో కళ్యాణదుర్గం(బి)కు మొదటి స్థానం

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

గెలుపొందిన అండర్-8 హాకీ టీం

ఈ నెల 20, 21 తేదీల్లో నిర్వహించిన హాకీ టోర్నీలో ఉభయ జిల్లాల (శ్రీ సత్యసాయి, అనంతపురం జిల్లాల) అండర్-8 మిక్స్డ్ జెండర్ హాకీ టోర్నమెంట్‌లో కళ్యాణదుర్గం (బి) హాకీ టీం మొదటి ప్లేస్, అనంతపురం హాకీ టీం సెకండ్ ప్లేస్, కళ్యాణదుర్గం (సి)టీంకు మూడవ స్థానం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ఆర్‌డిటిస్పోర్ట్స్ డైరెక్టర్‌సాయి, అనంతపురంజిల్లా సెక్రెటరీ ఎస్.అనిల్‌కుమార్, సత్యసాయి జిల్లా సెక్రెటరీ సూర్యప్రకాష్, ఆర్‌డిటి కోఆర్డినేటర్ ఓబులేసు, ఆర్‌డిటి కోచేస్ చౌడేశ్వరి, శంకర్‌లు శుభాకాంక్షలు తెలియజేశారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో అరకొర వసతులు

గుమ్మగట్ట,అక్టోబర్ 21,ప్రభాతవార్త:

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ముఖ్యంగా వైద్యాధికారులే ముఖ్య పాత్రులు అయితే వారికే ఆహారం లేక సతమతమయ్యారని ఆలస్యంగా వెలుగుచూసింది. వైద్యాధికారులే స్వయంగా ప్రభాత వార్తతో తెలుపడం గమనార్హం. మండలంలోని మారెంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమునకు గాను ప్రతి సచివాలయానికి 30 వేల రూపాయలు చోప్పున నిధులు మంజూరు చేసింది. కార్యక్రమం కొరకు నిధులు ఖర్చు చేయాల్సిన ఉంది కాని మారెంపల్లి గ్రామ సచివాలయంలో మధ్యాహ్నం సమయంలో భోజనం లేక వైద్య బృందం దాదాపు 35 మందికి సయస్యలు తలెల్లాయి. వైద్య బృందమే భోజనాలు ఏర్పాటు చేసుకున్నట్లు సమాచారం. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఇంటికి వైద్యం అందించేందుకు కృషి చేశారు. అధికారులు మాత్రం నిర్లక్ష్యం చేయడం దారుణం అని హెల్త్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు వాపోతున్నారు. ఈ విషయంపై ఎంపిడిఓ నరసింహమూర్తిని వివరణ కోరగా భోజనము ఏర్పాటు నిర్లక్ష్యం వాస్తవం ప్రతి సచివాలయానికి 30 వేల రూపాయలు నిధులు మంజూరు కాగా వాటిని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంకై వినియోగించాము భోజనము ఏర్పాటు విషయంలో నిర్లక్ష్యం జరిగిన విషయం వాస్తవం అయితే ఇంకోసారి సమస్యలు తలెత్తకుండా కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.

నాడు-నేడు పనుల్లో అక్రమాలకు తావు లేకుండా వేగవంతం చేయండి

-డిఇఓ మీనాక్షి

కొత్తచెరువు, అక్టోబర్ 21, ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న డిఇఓ మీనాక్షి

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా నాడు-నేడు పనులను ఎటువంటి అక్రమాలకు తావివ్వకుండా నాణ్యతగా, వేగవంతంగా పనులు పూర్తిచేయాలని డిఇఓ మీనాక్షి సూచించారు. మండల కేంద్రమైన కొత్తచెరువులోని బాలుర ఉన్నత పాఠశాల నందు జిల్లా మండల విద్యాశాఖ అధికారుల 1,2లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పెనుకొండ డివ్యూటీ డిఇఓ శ్రీరంగస్వామి, ఎడి-1 నాగరాజు, ఎడి-2 రామకృష్ణ, సమగ్రశిక్ష అసిస్టెంట్ మహేంద్ర రెడ్డి, జిసిడిఓ శివ మాధవి, ఆలెస్కో, సోమందేపల్లి ఎంఇఓ-2 ఆనంద్‌బాబు, డిసిఇబి భాస్కర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఇఓ మాటాల్డుతూ, మీ మండలాల పరిధిలో ఉన్న ఎదోఒక పాఠశాలో ప్రార్థనా సమయానికి పాఠశాలలో ఉండాలని, అలాగే మధ్యాహ్న భోజనంను ఖచ్చితంగా పరిశీలించాలని, ప్రతి రోజూ ఖచ్చితంగా రెండు పాఠశాలలను పర్యవేక్షించి లోపాలు ఏమైనా ఉంటే జిల్లా విద్యాధికారి దృష్టికి తీసుకురావాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల ఫేషియల్ అటెండెన్స్, విద్యార్థుల హాజరు డైరీలను పరిశీలించాలని, పాఠశాల్లో మరుగుదొడ్లు, విద్యార్థులకు అందజేసే శానిటేషన్ నాప్‌కిన్స్ తదితర వాటిని పరిశీలించాలి. ప్రభుత్వం పంపిణీ చేసిన ట్యాబుల వినియోగం తీరును వాటిలోఉన్న బైజ్యూస్ పాఠ్యాంసాలను వినియోగంను పరిశీలించాలని, ప్రభుత్వ, కార్పోరేట్ స్కూళ్ళను పర్యవేక్షించి ప్రభుత్వ నిబంధనల మేరకు అడ్మిషన్లు తరగతి గదిలో విద్యార్తుల సంఖ్య బస్సుల యొక్క కండీషన్లు తదితర వాటిని పరిశీలించాలన్నారు.

కొట్లపల్లిలో ఘనంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్ట

పుట్టపర్తి, అక్టోబర్ 21, ప్రభాతవార్త

మండల పరిధిలోని కొట్లపల్లి గ్రామంలో శనివారం ఘనంగా వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. ఉదయం గ్రామంలోని వాల్మీకి మహిళలందరూ కళశాలతో ఊరేగింపుగా వెళ్ళి పండుగ వాతావరణంలో శ్రీరాముడు, వాల్మీకి మహర్షి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్టకు కుంటెల్ల ఎల్లమ్మ, రామకృష్ణలు స్థలాన్ని ఉచితంగా ఇవ్వగా, దాదాపు లక్ష రూపాయల వ్యయంతో ప్రధాన రహదారి ప్రక్కనే అత్యంత సుందరంగా ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి విగ్రహావిష్కరణకు రాష్ట్ర వాల్మీకి నేత మాజీ అహుడా ఛైర్మన్ అంబికా లక్ష్మినారాయణ, పుడా ఛైర్‌పర్సన్ జి.లక్ష్మినరసమ్మ, వైసిపి మండల మాజీ కన్వీనర్ గంగాద్రి, తెదేపా రాష్ట్ర వాల్మీకి సాధికారత డైరెక్టర్ జయచంద్ర, పెడపల్లి మనోహర్, జగన్‌లతో పాటు గ్రామంలోని వాల్మీకులు, వివిధ గ్రామాల నుండి విచ్చేసిన ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులుగా విచ్చేసిన నాయకులు గ్రామస్తులను ప్రత్యేక అభినందించారు. ఎంతో వెనుకబాటుతనంతో ఉన్న వాల్మీకులు విద్యపరంగా పిల్లలను బాగా చదివించి సమాజంలో చైతన్యవంతులై ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని అంబికా లక్ష్మినారాయణ కోరారు.

ముగిసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలు

కనగానపల్లి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండలంలోని తగరకుంట గ్రామంలోని సచివాలయంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా కన్వీనర్ మామిళ్లపల్లి అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా గ్రామాల్లోని నిరుపేద ప్రజలకు మండల వ్యాప్తంగా వేలాది మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేయడం జరిగిఇందని ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి ఆరోగ్యశ్రీ ద్వారా నెట్‌వర్క్ ఆసుపత్రులకు రెఫర్ చేయడం జరిగందని అన్నారు. అలాగే ఈ కార్యక్రమం మొదటి నుంచి పాల్గొని విజయం కావడానికి సహకరించిన అధికారులకు వైఎస్ఆర్ సిపి మండల కన్వీనర్ మామిళ్లపల్లి అమర్‌నాథ్‌రెడ్డి చేతుల మీదుగా వారికి శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి అనిల్‌కుమార్, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాసులు, ఎంపిటిసి కృష్ణారెడ్డి, గ్రామ పంచాయితీ ఇన్‌చార్జ్ ఎం.చంద్రశేఖర్, ఎంపిపి భాగ్యమ్మ, వైసిపి నాయకులు వెంకటరాముడు, విఏఏ భార్గవ్, మండల అధికారులు, వైకాపామండల నాయకులు, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

బకాయిలుచెల్లించకుంటే పభ్రుత్వానికి గుణపాఠం తప్పదు -ఎస్‌టియు

పుట్టపర్తి, అక్టోబర్ 21, ప్రభాతవార్త

ఆక్రందన దీక్షలో పాల్గొన్న ఎస్‌టియు నాయకులు

ఉద్యోగ, ఉపాధ్యాయ దీర్ఘకాలిక ఆర్థిక బయాకిలను సత్వరం చెల్లించాలని లేకుండా ఈ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని ఎస్‌టియు నాయకులు మండిపడ్డారు. శనివారం ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట వారు ఆక్రందన దీక్ష నిర్వహించారు. ఈ మేరకు అధ్యక్ష ప్రదాన కార్యదర్శులు రామ్మోహన్, శ్రీనివాసులు మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక, ఆర్జిత, జీవిత బీమా, భవిష్యనిధి, కరువు భత్యం, 11వ పిఆర్‌సా బకాయిలు దాదాపు రూ.1500ల కొట్లకుపైగా ఉన్నట్లు తెలియజేశారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సిపిఎస్)రూ.500 కోట్లు, ఉపాధ్యాయుల మ్యాచింగ్ రూ.500 కోట్లు ఇంతవరకు ఎస్ఎస్‌టిఎల్ కంపెనీకి జమకాలేదని, జిపిఎస్ పేరుతో కొత్తనాటకానికి తెరలేపారన్నారు. రాష్ట్ర కౌన్సిలర్ కోనంకి చంద్రశేఖర్ మాట్లాడుతూ, జీవో నెంబర్ 117 ప్రకారం 3,4,5 తరగతుల విలీనంతో పాఠశాల విద్యావ్యవస్థ నిర్వీర్యం అవుతున్నదన్నారు. అలాగే జిల్లా ఆర్థిక కార్యదర్శి ఆదినారాయణ మాట్లాడుతూ, బోధనేతర యాప్‌లు రద్దుచేయాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించకపోతే రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, లక్ష్మిప్రసాద్, వెంగమనాయుడు, కిరయన్న, నారాయణప్ప, కృష్ణప్ప, నాగేంద్ర, గోబ్రేనాయక్, సుధాకర్, వెంకటనాయుడు, రమేష్, ఫయాజ్, శ్రీనివాసులు, విజయ్‌కుమార్, రాధారమణ, లక్ష్మినరసప్ప, శివయ్య, వర్మ, వెంకటనారాయణ, విశ్వనాథ్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

మీనాక్షి దేవిగా కన్యకా పరమేశ్వరి

తాడిమర్రి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

దసరా ఉత్సవాలలో భాగంగా శనివారం కన్యకా పరమేశ్వరి ఆలయంలో విశేష పూజలు జరిగాయి. ఈ సందర్భంగా కన్యకా పరమేశ్వరి మూల విరాట్‌కు పంచామృతాభిషేకం నిర్వహించి పూజలు గావించారు. ఈ సందర్భంగా పలు రకాల పుష్పాలతో పట్టు చీరలతో అమ్మవారిని మీనాక్షి దేవిగా అలంకరించి పూజలు చేశారు. మీనాక్షి అష్టోత్తర శతనామవలి పటించి కుంకుమార్చన నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

వరుణుడి కరుణకై ముస్లింల ప్రార్థనలు

గుత్తి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

వర్షాభావ పరిస్థితుల కారణంగా గుత్తి మున్సిపాలిటీ, గ్రామీణప్రాంతాల్లో తీవ్ర నీటి ఎద్దడి నెలకొన్న నేపథ్యంలో శనివారం గుత్తిచెరువులో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు గావించారు. ఈ సందర్భంగా గుత్తి, గుత్తిఆర్ఎస్‌లోని దాదాపు 11 మసీదులకు చెందిన ముస్లిం మతపెద్దలు, ప్రముఖులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. వర్షం కురిసి భూగర్భజలాలు పెంపొందించి ప్రజల ఇక్కట్లు తీరాలని వారు దువా చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ముస్లింలతో పాటు క్వాజీఅబ్దుల్‌హై, కన్వీనర్ హుసేన్‌పీరా, వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, ముతవల్లిలు, తదితర మత పెద్దలు పాల్గొన్నారు.

గౌరవపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసిని నూతన ఆర్‌డిఓ

గుంతకల్లు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డిను కలిసిన గుంతకల్లు ఆర్‌డిఓ కె.అనురాధ.

గుంతకల్లు రెవెన్యూ డివిజన్ కార్యాలయం నూతన ఆర్‌డిఓ కె.అనురాధ శనివారం ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డిను గుంతకల్లు పట్టణంలోని ఆయన నివాసంలో గౌరవపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వ ఉత్తర్వుల ఆదేశాల మేరకు గుంతకల్లు ఆర్‌డిఓగా విధుల నిర్వహణలో భాగంగా ఎమ్మెల్యేకు గౌరవప్రదంగా ఫలములను అందించి సంప్రదించారు. ఈక్రమంలో ఆమె కార్యాలయంలో తమ విధుల పట్ల స్నేహపూర్వకంగా సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.

నేత్రానందకరంగా విశేష అలంకరణలో శ్రీవాసవాంబ...

విశేష అలంకరణలో శ్రీవాసవాంబ (మూలవరులు).

ప్రత్యేక వేధికపై విశేష అలంకరణలో శ్రీ లంక శాంకరీదేవి.

గుంతకల్లు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

దసరాపండువను పురస్కరించుకుని శ్రీ దేవీశరన్నవరాత్ర మహోత్సవములలో భాగంగా ఏడవరోజు గుంతకల్లు పట్టణంలోని వివిద దేవస్థానాలలో ఆయా అర్చకుల బృందం ఆయా ఆలయాల అమ్మవార్లను విశేష అలంకరణ గావింపుతో హ

నూతన ఆర్డిఓ వంశీకృష్ణ బాధ్యతల స్వీకరణ

జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న నూతన ఆర్డిఓ వంశీకృష్ణ

కదిరి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

రెవెన్యూ డివిజన్ అధికారిగా సన్ని వంశీ కృష్ణ శనివారం ఆయన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చొరవ తీసుకుంటానన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనను సంప్రదించాలన్నారు. అంతకు ముందు నూతన ఆర్డిఓకు తహశీల్దారులు, రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం నూతన ఆర్డిఓ పుట్టపర్తిలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అరుణ్‌బాబును కలిసి పుష్ప గుచ్చం అందజేశారు. అనంతరం పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం.

అనారోగ్యంతో మృతి చెందిన సొసైటీ ఉద్యోగి

మునికుమార్ (ఫైల్‌ఫోటో)

ముదిగుబ్బ, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలో నివాసం వుంటున్న మారాల సొసైటీ ఉద్యోగి మునికు మార్ (58) శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. మునికుమార్ గత కొన్ని సంవత్సరాలుగా సొసైటీ బ్యాంకులో విధులు నిర్వహిస్తున్నారు. గతం లో ఇతని భార్య అనారోగ్యంతో మృతి చెందగా అప్పటి నుండి మాన సికవత్తిడికి గురవుతున్నారని కుటుంబసభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో గత మూడు రోజులుగా అనారోగ్యానికి గురి కాగా ఇతనికి మెరుగైన వైద్యం అందించేందుకు అనంతపురం ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. అయితే ఒక్కసారిగా రక్తపోటు అధికమై తలలోని నరాల వ్యవస్థ దెబ్బతిన డంతో అక్కడే మృతి చెందినట్లు తెలిపారు. స్వస్థలం ముదిగుబ్బ కావడంతో అధిక సంఖ్యలో మునికుమార్ మృతదేహాన్ని చూసేందుకు తరలివెళ్లారు. మునికుమార్‌కు కుమారుడు, కుమార్తె వున్నారు. అయితే వారు వివాహం చేసుకుని బయట వుండడంతో ఒంటరి జీవితాన్ని భరించలేక మానసిక ఒత్తిడికి గురై మృతి చెందినట్లు తెలిపారు.

ఘనంగా పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం

పోలీసు అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న ఎస్సై లింగన్న సిబ్బంది

నల్లచెరువు, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఎస్సై లింగన్న ఆధ్వర్యంలో పోలీసుల అమరవీరుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. అమరవీరుల చిత్రపటాలకు పటాల కు పూలమాలలు వేసి ఘన నివా ళులు అర్పించారు. ఈ సందర్భ ంగా ఎస్సై లింగన్న మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే వారి కుటుంబాలకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని, సమాజం కోసం ప్రాణత్యాగం చేసిన పోలీసు కుటుం బాలకు పోలీస్ శాఖలో పాటు ప్రజలు కూడా అండగా నిలవాలన్నారు. దేశ సమాజం కోసం పోలీసులు త్యాగాలు మరువలేనివని, ప్రజాస్వా య్య వ్యవస్థలు పోలీస్ వ్యవస్థ ఎంతో కీలకమైందని, దేశ రక్ష అన్న సమాజ భద్రత రక్షణల కోసం ప్రాణాలు అర్పించిన పోలీసుల అమరవీరుల ఆశయా లను పూర్తిగా తీసుకొని ముందుకెళ్ళాలని, పోలీసుల అమరవీరుల స్మరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. ప్రతి ఒక్కరూ అమరులైన పోలీస్‌ల త్యాగాలను గుర్తు చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో ప్రతిఏటా పది రోజుల పాటు ఈ వారోత్సవాలు అక్టోబర్ 21 తేదిన అమరవీరుల సంస్మరణ గడిచిన 64 సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారనీ గ్రామంలో అమరవీరుల చిత్రాలను అక్కడక్కడ అతికించారు. దేశ రక్షణతో పాటు సమాజంలో ప్రశాంతత నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అమరవీరుల దినోత్సవంలో పోలీస్ సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ఆర్థిక సహాయం అందజేస్తున్న మండల కన్వీనర్ బట్టి హైదర్‌వలి

నల్లచెరువు, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన వైసిపి కార్యకర్త గుడుసాహెబ్ (76) అనారోగ్యంతో శనివారం ఉదయం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న వైసిపి మండల కన్వీనర్ హైదర్‌వలి గుడుసాహెబ్ మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ఆదేశాల మేరకు మృతుని కుటుంబ సభ్యులకు రూ. 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశామని కన్వీనర్ హైదర్‌వలి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, జెసిఎస్ రాజశేఖర్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

లలితాదేవి అలంకరణలో వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారు

లలితాదేవి అలంకరణలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారు

లలితాదేవి అలంకరణలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారు

నల్లచెరువు, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

దేవి నవరాత్రుల సందర్భంగా శనివారం నల్లచెరువులో వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయం నందు 7వ రోజు లలిత దేవి ఆలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి అదేవిధంగా ప్రత్యేకంగా సీతారాముల వేషధారణలో బొమ్మల కొలువుదీరిన అమ్మవారు వివిధ రూపాల్లో ఉన్న అమ్మవారిని దర్శించుకోడానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. అమ్మవారికి ఉభయదారులుగా సకల వరలక్ష్మమ్మ, గిరి, నారాయణమూర్తి, నగేష్ కుటుంబ సభ్యులు, వాసవీ కన్యకాపరమేశ్వరి కమిటీ సభ్యులు, వాసవీ భజన మండలి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

లలితా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

లలితా త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారు

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 21, ప్రభాతవార్త : దసరా నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు శనివారం 7వ రోజు లలితా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక ఎస్సీ కాలనీలో అమ్మవారిని కొలువుదీర్చి అమ్మవారి రూపాలను ప్రదర్శిస్తూ నిత్యకైంకర్య పూజలను నిర్వహిస్తు న్నారు. కాలనీ వాసులు ప్రతి రోజు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందచేస్తున్నారు. ఈ సందర్భంగా దుర్గామాతకు తొమ్మిది ప్రత్యేక రూపాల్లో పూజలు చేయనున్నట్లు కాలనీ వాసులు తెలిపారు.

శ్రీమహాలక్ష్మిదేవి అలంకారంలో శ్రీచౌడేశ్వరిదేవి

శ్రీమహాలక్ష్మిదేవిగా శ్రీచౌడేశ్వరిదేవి

అమడగూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

అమడగూరు మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వదేవి ఆలయంలో శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శనివారం శ్రీమహాలక్ష్మిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి అర్చకులు మంజునాథ అభిషేకాలు, కుంకుమార్చనలు, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీమహాగణపతిపూజ, కుంకుమా ర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. అమ్మవారిని గులాబీ వర్ణం పట్టుచీరతో అలంకరించి బెల్లం పొంగలి నైవేద్యంగా సమర్పించారు. ఆల యానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ ధర్మకర్త పొట్ట పురుషోత్తంరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అందుకున్న ద డిసైడర్ టీం

మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అందుకుంటున్న శివ

అమడగూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

అమడగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అమడగూరు యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా మొదటి రోజు శనివారం ద డిసైడర్ టీముకు మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఎంపికైన సందర్భ ంగా స్థానిక సర్పంచు షబ్బీర్ వీరానిపల్లి శివకు మ్యాన్ ఆఫ్‌ది మా ్యచ్ మెమెంటోను అందించారు. ఈ టోర్నమెంట్ ఇంకా రెండు రోజులు జరుగుతున్న సందర్భంగా ఫైనల్‌గా గెలుపొందిన విన్నర్, రన్నర్‌లకు బహుమతులు అందచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్య క్రమంలో మంజునాథ, నాగార్జున, శివ, రామాంజి, గంగులప్ప, సద్దా మ్, అశోక్, భాను, నాగార్జున, బషీర్, రామాంజులు, కాలేస్, వినయ్, మురళి,, తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.

జంప్‌రోప్ జాతీయ స్థాయిలో గోల్డ్‌మెడల్ సాధించిన ప్రశాంత్‌నాయక్

గోల్డ్ మెడల్ సాధించిన ప్రశాంత్ నాయక్

అమడగూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండలంలోని తుమ్మల పంచాయతీ మలకవారిపల్లి తాండాకు చెందిన మూడే ప్రశాంత్‌కుమార్ జాతీయస్థాయిలో గోల్డ్‌మెడల్ సాధించాడు. వివరాలు ఇలా వున్నాయి. తిరుపాల్‌నాయక్ కుమారుడైన ప్రశాంత్‌నాయక్ ప్రసు ్తతం కదిరి పబ్లిక్ ఐటిఐ కళాశాలలో చదువతున్నాడని అసోసియేషన్ తరుపున ఈ నెల 15,16,17 తేదీల్లో తెనాలిలో జరిగిన జాతీయస్థాయి జంప్‌రోప్ క్రీడల్లో ప్రశాంత్‌నాయక్ గోల్డ్‌మెడల్ సాధించాడని ఇతను గతంలో జిల్లాలో సిల్వర్ మెడల్ సాధించాడని, రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించినట్లు వచ్చే డిసెంబర్ 20వతేదీన బ్యాంకాక్‌లో జరిగే అంతర్జాతీయ జంప్ రోప్ క్రీడల్లో పాల్గొంటారని బంధువులు తెలిపారు. మారుమూల ప్రాంతమైన మలకవారిపల్లిలో పుట్టి పెరిగి అంతర్జాతీయ స్థాయికి ఎదగడంతో ప్రశాంత్‌నాయక్‌కు తల్లిదండ్రులతో పాటు మండల ప్రజలు అభినందనలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు.

భీమా సహాయం అందజేత

నల్లచెరువు, అక్టోబర్ 21, ప్రభాతవార్త:

మండల పరిధిలోని తిరుమల దేవరపల్లికి చెందిన జె.కిరణ్(28) అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందడం జరిగింది. మృతుడి భార్య జె.చందనకు వైసిపి భీమా తక్షణ సహాయం క్రింద రూ. 10వేల రూపాయలు వైసిపి మండల కన్వీనర్ హైదర్‌వలి, స్థానిక వైసిపి నాయకులు సానే హరినాథ్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, కుళ్ళాయి రెడ్డి, ఎంపిటిసి భాస్కర్‌రెడ్డి, జెసిఎస్ రాజశేఖర్ చేతుల మీదుగా అందజేశారు. వెల్‌ఫేర్ అసిస్టెంట్ శివశంకర్ నాయక్, వాలంటీర్ పి. చందన పాల్గొన్నారు.

ఖబడ్దార్ కేతిరెడ్డి...

- జనసేన నాయకులు రాజారెడ్డిపై దాడిని ఆషామాషీగా వదిలిపెట్టం - పవన్‌కళ్యాణ్ స్ఫూర్తితో మీ భరతం పడతాం - రాజారెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండించిన జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

మాట్లాడుతున్న జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

ఖబడ్దార్ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి..ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను తాళలేక ఓటమి భయంతో జనసేనకు వస్తున్న ఆదరణను ఓర్వలేక జనసేన నాయకులపై మీరు అల్లరి మూకలతో దాడులు చేయిస్తే జనసేన నాయకులు, కార్యకర్తలు భయపడతారు అనుకుంటే మీ పొరపాటే, జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ స్ఫూర్తిని అణువణువునా నింపుకున్న జనసేన నాయకులు, కార్యకర్తలు ఇలాంటి దాడులకు భయపడే ప్రసక్తేలేదని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఘాటుగా స్పందించారు. అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మీ భరతం పడతామన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆగడాలు రోజురోజుకు శృతి మించిపోయాయ న్నారు. తిరిగి ఫ్యాక్షన్ రాజకీయాలను చేయాలన్న విధంగా ఆయన వ్యవహరిస్తే సహించేది లేదన్నారు. సిసి పుటేజిలో స్పష్టంగా దాడి చేసిన వారు కనబడుతున్నా ఇంత వరకు పోలీసు యంత్రాంగం వారిని అరెస్ట్ చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. వైసిపికి పోలీసులు వత్తాసుగా వ్యవహరించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. వైసిపి ఎన్ని కుయుక్తులు దాడులు చేసిన జనసేన నాయకులు, కార్యకర్తలు ఏమాత్రం వెనుకడుగు వేసే ప్రసక్తేలేదని అవసరమైతే జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు వైసిపి మెడలు వంచుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శులు రాపా ధనంజయ్, సంజీవరాయుడు, కిరణ్‌కుమార్, సిద్ధు, జయమ్మ, అవుకు విజయ్‌కుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శులు హుస్సేన్, దరాజ్‌బాషా, నగర కార్యదర్శులు ఆకుల అశోక్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జనసేన నాయకునిపై దాడిని ఖండిస్తున్నాం : జనసేన మహిళా నాయకురాలు శశిరేఖ

ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అంటూ వైసిపి నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు జనసేన పార్టీ మహిళా నాయకులు శశిరేఖ. ధర్మవరం నియోజకవర్గంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి నేతృత్వంలో ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న తరుణంలో ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అనుచరులు జనసేన నాయకులు రాజారెడ్డిపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

దాడిని ఖండిస్తున్నాం : జనసేన పార్టీ నాయకుడు రాజారెడ్డిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన నాయకులు జయరామిరెడ్డి, భవాని రవికుమార్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భౌతికంగా దాడులు చేస్తే జనసేన నాయకులు, కార్యకర్తలు ఊరుకోరన్నారు. మేము తిరిగి ప్రతిఘటిస్తే మీ పరిస్థితి ఏంటో ఒకమారు అర్థం చేసుకోవాలని వారు హెచ్చరించారు. ఇలాంటి దాడులు మరొకమారు పునరావృతం కాకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

నగరంలో కొనసాగిన బాబుతో నేను కార్యక్రమం

పూజల్లో పాల్గొన్న టిడిపి నాయకులు

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఆదేశాల మేరకు అంబేద్కర్‌నగర్‌లో ఇంటింటి కి బాబుతో నేను కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి చంద్రబాబు అక్రమ అరెస్ట్ తీరును ప్రజలకు వివరించారు. దసరా ఉత్సవాల్లో భాగంగా వెలసిన అమ్మవారి విగ్రహం ఎదుట ముఖ్యమంత్రి జగన్‌కు మంచి బుద్ధిని ప్రసాదించు తల్లి అంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ మహేష్, యూనిట్ ఇన్‌చార్జ్ చెరువుతోట పవన్, బూత్ ఇన్‌చార్జ్‌లు సాకే వెంకటేష్, జిల్లా అధికారప్రతినిధి సరిపూటి రమణ, జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి సుధాకర్‌యాదవ్, మాజీ కార్పోరేటర్ దాసరి శ్రీధర్, చిరోళ్ల రామాంజి, డాక్టర్ లక్ష్మీప్రసాద్, సున్నం శ్రీనివాసులు, బొమ్మినేని శివ, రుషివర్ధన్, వినోద్‌మంజు, సరిపూటి శ్రీకాంత్, రామాంజినేయులు, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు, ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమవుదాం

- డిఐజి అమ్మిరెడ్డి, జిల్లా ఎస్‌పి అన్బురాజన్ పిలుపు - జిల్లా ప్రశాంతత, ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసుల విధులు

అనంతపురం ఓల్డ్‌టౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

సమాజ భద్రత, రక్షణల కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితం అవుదామని అనంతపురం రేంజ్ డిఐజి అమ్మిరెడ్డి, జిల్లా ఎస్‌పి అన్బురాజన్‌లు పిలుపునిచ్చారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సాయుధ బలగాల నుండి డిఐజి, ఎస్‌పిలు గౌరవవందనం స్వీకరించి అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ పోలీసుల త్యాగాలను గుర్తించుకునే దినం. 1959 అక్టోబర్ 21న లడక్ ప్రాంతంలో మనదేశి మిలటరీ బలగాలకు చైనా దళాలకు భీకర యుద్ధం జరిగింది. ఆ సందర్భంగా మన వీర జవానులు 10 మంది మృతి చెందారు. అప్పటి నుండి ప్రతి ఏటా సంస్మరణ దినం జరుపుకుంటున్నామన్నారు. విధి నిర్వహణలో పోలీసులు ఎన్నో త్యాగాలు చేసి సేవలు అందిస్తున్నారన్నారు. ఈ క్రమంలో ప్రాణాలొదిలిన ప్రతి అమర పోలీసులకు నివాళులు అర్పిస్తున్నామన్నారు. సమాజ ప్రశాంతతకు అందరూ పనిచేయాలన్నారు. సమాజం కోసం ప్రాణాలు త్యాగం చేసిన పోలీసు కుటుంబాలకు పోలీసుశాఖతో పాటు ప్రజలు కూడా అండగా వుండాలన్నారు. పోలీసు వ్యవస్థలు దేశ రక్షణతో పాటు సమాజంలో ప్రశాంతత నెలకొల్ప డానికి కృషి చేస్తున్నాయన్నారు.

పోలీసు అమరవీరుల కుటుంబాలకు చెక్కులు అందజేత : కుటుంద పెద్ద దిక్కును కోల్పోయామని ఆధైర్యపడకండి మీకు అండగా పోలీసు శాఖ వుంటుందని డిఐజి, ఎస్‌పిలు పోలీసు అమరవీరుల కుటుంబాలకు భరోసా కల్పించారు. పోలీసు అమరవీరుల కుటుంబాల్లో ఏమైనా సమస్యలున్నా ప్రభుత్వ ప్రయోజనాలు అందకపోయినా తమ దృష్టికి తీసుకరావాలని డిఐజి, ఎస్‌పిలు తెలియచేశారు. అనంతరం గత ఏడాది రోడ్డు ప్రమాదాలు, తదితర కారణాలతో మృతి చెందిన 15 మందికి, గతంలో అసాంఘిక శక్తుల చేతుల్లో మృతి చెందిన ఇద్దరి కుటుంబాలకు కలిపి మొత్తం 1.45 లక్షలను చెక్కుల రూపంలో ఆయా కుటుంబాలకు అందచేశారు.

కారుణ్య నియామకం కింద ఒకరికి హోంగార్డు ఉద్యోగం : జిల్లాలోని కసాపురం పోలీసుస్టేషన్‌లో హోంగార్డుగా డి.మస్తాన్‌వలి పనిచేస్తూ ఇటీవలే మృతి చెందారు. ఆయన భార్య డి.ఖాసీంబీకు కారుణ్య నియామకం కింద హోంగార్డు ఉద్యోగం ఇచ్చారు. ఇందుకు సంబంధించిన నియామక ఉత్తర్వులను డిఐజి, ఎస్‌పిలు డి.ఖాసీంబీకి అందచేశారు.

నగరంలో పోలీసుల భారీ ర్యాలీ : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్‌పి అన్బురాజన్ ఆధ్వర్యంలో పోలీసులు నగరంలో శనివారం భారీ నిర్వహించారు. స్థానిక తెలుగుతల్లి విగ్రహం నుండి ర్యాలీ ప్రారంభమై వైజంక్షన్ సప్తగిరి సర్కిల్ వరకు కొనసాగింది. అక్కడి నుండి తిరిగి జిల్లా పోలీసు కార్యాలయంలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్దకు ర్యాలీ చేరుకుంది. ఈ కార్యక్రమంలో జెడ్‌పిచైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, జిల్లా అటవీసంరక్షణశాఖ అధికారి సందీప్ కృపాకర్ గుండాల, డిటిసి వీరరాజు, అదనపు ఎస్‌పిలు ఆర్.విజయభాస్కర్‌రెడ్డి, జి.రామకృష్ణ, ఎ.హనుమంతు (ఏఆర్), డిఎస్‌పిలు ప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసులు, సిఎం గంగయ్య, మునిరాజ్ (ఏఆర్), లీగల్ అడ్వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి, డిపిఒ ఏఒ శంకర్, ఎస్‌పి సిసి ఆంజనేయప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాసుల నాయుడు, పలువురు సిఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, అమర పోలీసు కుటుంబాలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

రక్తదాన శిబిరంలో పాల్గొన్న లయన్స్‌క్లబ్ సభ్యులు

యాడికి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని ఓ ప్రైవేటు భవనంలో ఆర్డీటి సౌజన్యంతో లయన్స్, లియోక్లబ్ ఆధ్వర్యంలో శనివారం పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పోలీసు అమరవీరుల స్థూపానికి జ్యోతిప్రజ్వలన చేసి అమరులైన పోలీసులకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మెగా రక్త్దాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు రవికుమార్‌రెడ్డి, ఇస్మాయిల్ మాట్లాడుతూ కరోనా సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి, కుటుంబాలకు దూరంగా వుంటూ సమాజ శ్రేయస్సు కోసం పోలీసులు, ఆర్డీటి సంస్థ వారు అద్భుతమైన సేవలు అందించారని వారు పేర్కొన్నారు. ఇందులో భాగంగా దాదాపు 62 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటి సిబ్బంది జగదారెడ్డి, ఆది, లయన్స్, లియోక్లబ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు దుస్తులు, సరుకులు పంపిణీ

పంచాయతీ కార్మికులు సరుకు లు, దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

యాడికి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

యాడికి మండలం రాయలచెరువు గ్రామ పంచాయతీ కార్మికులకు శనివారం దుస్తులు, నిత్యావసరసరకులను సర్పంచు తలారి అరుణ నాగేష్, కార్యదర్శి అరుణ్‌లు పంపిణీ చేశారు. రాయలచెరువు గ్రామ పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు, సిబ్బందికి, దసరా పండుగను పురస్కరించుకుని వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్ రషీదు, హనుమంతరెడ్డి, భోగాతి నారాయణరెడ్డి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లలితత్రిపురసుందరిదేవి అలంకారంలో పెద్దమ్మతల్లి

శ్రీలలితత్రిపుర సుందరి అలంకారంలో పెద్దమ్మతల్లి

యాడికి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండలంలోని యాడికి, రాయలచెరువు, చందన, కోనఉప్పలపాడు, నిట్టూరు, రామరాజుపల్లి, తదితర గ్రామాల్లోని అమ్మవారి ఆలయాల్లో శరన్న వరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాడికి కన్యకాపరమేశ్వరి ఆలయం, పెద్దమ్మతల్లి ఆలయంలో అర్చకులు మహాగణపతిపూజ, అమ్మవారికి అభిషేకాలు, రుద్రాభిషేకం, దీక్షా హోమము, వాస్తుహోమం, నవగ్ర హ జపములు, సుందరకాండ పారాయణం, శ్రీవాసవిదేవి సహస్ర నామ కుంకుమార్చన, శ్రీలలితత్రిపురసుందరి అష్టోత్తర శతనామ కుంకుమార్చన, అమ్మోరు పల్లకి సేవ, విశేష హారతులు, మహామంగళహారతి, తదితర పూజ లు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. యాడికి కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో వాసవిమాతకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

శ్రీమహాసరస్వతి అలంకరణలో గాయత్రిమాత

శ్రీమహా సరస్వతిగా అమ్మవారు

తాడిపత్రిఅర్బన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

పట్టణంలోని సంజీవనగర్ రోడ్డులో వెలసిన శ్రీగాయత్రిదేవి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీగాయ త్రిదేవి అమ్మవారు శ్రీమహాసరస్వతిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం అర్చకులు హర్షవర్ధన్‌శర్మ ఆధ్వర్యంలో గణపతిపూజ, పుణ్యాహవచనము, ఋత్విగ్వరణం, పంచగవ్యప్రాసనం, అమ్మవారికి అభిషే కాలు, అర్చనలు, హోమాలు, మహామంగళహారతి తదితర పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవా రిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. హాజరైన భక్తులకు తీర్థప్రసా దాలు పంపిణీ చేశారు.

శ్రీలలితాదేవి అలంకారంలో అమ్మవారు

శ్రీరాజరాజేశ్వరి దేవి

30న హామీ పత్రాలతో లేఅవుట్లలోకి రండి..స్థలాలు చూపుతాం..!

-దీర్ఘకాలిక సమస్య పరిష్కారంతో 560 మంది లబ్దిదారులకు దసరా ముందే వచ్చిరది -టీడీపీ ప్రభుత్వంలా ఓట్ల కోసం పనికిరాని పట్టాలిచ్చి చేతులు దులుపుకోవడం మాకు తెలియదు -తహశీల్దార్ కార్యాలయంలో లబ్దిదారులనుద్దేశించి ప్రసంగంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి -పట్టణంలో భారీ ర్యాలీ, దివంగత సీయం వై.ఎస్.ఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి

తహశీల్దార్ జి.హరిప్రసాద్‌తో చర్చిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

లబ్దిదారులనుద్దేశించి మాట్లాడు తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, అక్టోబర్ 21 ప్రభాతవార్త

ఇంటి స్థలాల కోసం సుదీర్ఘ కాలంగా ఎదురుచూస్తున్న పేదల సమస్యకు ఇన్నాళ్ళకు పరిష్కారం దొరికిందని నాడు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా హామీ పత్రాలు పొందిన లబ్దిదారులు 560 మంది ఈనెల 30వ తేదీన ఆయా లేఅవుట్లలోకి వస్తే సర్వేయర్లతో కొలతలు వేయించి మీకు స్థలాలు చూపిస్తామని ఇక మీరు ఇళ్లు కట్టుకోవడమే తరువాయని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. అధికార వైఎస్సార్‌సీపీ పార్టీ పిలుపు మేరకు శనివారం ఉదయం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయానికి తరలివచ్చిన లబ్దిదారుల నుద్దేశించి ఆయన సుదీర్ఘ ప్రసంగం చేశారు. అంతకు ముందు స్థానిక ప్రజాప్రతి నిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి తహశీల్దార్ జి.హరి ప్రసాద్‌తో సమావేశమై పలు అంశాలు చర్చించారు. మహిళా లబ్దిదా రులతో కలిసి ర్యాలీగా వెళ్లి దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్ .రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళురల్పించగా పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చారు. తహశీల్దార్ కార్యాలయంలో లబ్దిదారు లనుద్దేశించి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ దివంగతం వై.ఎస్.ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 2009లో ఇంటిస్థలాలు ఇవ్వడానికి 86 ఎకరాల భూమిని కొనడం జరిగిందని దురదృష్ట వశాత్తు ఆయన మరణించిన తరువాత ఆ ప్రక్రియ పూర్తిగా మరుగున పడిందన్నారు. స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టించి ఇవ్వమంటే టీడీపీ ప్రభుత్వం మోసం చేస్తూ వచ్చిందని దీంతో వివిధ రూపాల్లో ఆందోళన కార్యక్రమాలు సుదీర్ఘ కాలం చేయాల్సి వచ్చిందన్నారు. నాడు ప్రతిపక్ష నేతగావున్న వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిను రప్పించి పెద్ద బహిరంగ సభ ఏర్పాటు చేయించి హంద్రీనీవా, ఇంటి స్థలాల సమస్యపై ప్రకటన చేయించామన్నారు.

నాడు ఆయన ఇప్పు డున్న ప్రభుత్వం పట్టాలి వ్వకుంటే తాను అధికారంలోకి వచ్చిన 3 నెలల్లో పట్టాలిస్తానని ప్రకటిం చడంతో పేరు జనగ్‌కు వస్తుందని ఎన్నికల ప్రకటన వెలువడిన తరువాత టీడీపీ ప్రభుత్వం హడావుడిగా పట్టాల పేరుతో చిత్తు కాగితాలు పంచిం దన్నారు. ఒక పట్టాపై 14 సర్వే నంబర్లువేసి చెక్‌బం దీలు లేకుండా మోసం చేశారన్నారు. అవి మోసంచేసి ఓట్లు వేయిం చుకోవడానికి మాత్రమే పనికొ చ్చాయన్నారు. భూమి కొనింది రాజశేఖర్‌రెడ్డి, పోరాటం చేసింది తానైతే పట్టాల పేరుతో చిత్తుకా గితాలివ్వగానే పయ్యావుల కేశవ్‌కు ఓట్లేశారన్నారు. అయినా వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాజకీయాలకు అతీతంగా నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం కింద కొందరు అనర్హులు ఉన్నా రని తెలిసినా బృహత్తర కార్యక్రమంకు అవరోదం ఏర్పడరాదన్న ఉద్దేశంతో (టీడీపీ వారికి చెందిన ఉన్నవాళ్లు ఉన్నా) ముందు కెళ్లి 3వేల మందికి పట్టా లిచ్చి ఇళ్లు మంజూరు చేయించామన్నారు. అయితే కొందరు భూమి యజమా నులు తమకు ప్రభుత్వం ఇచ్చిన పరిహారం చాలదని కోర్టుకు వెళ్లడంతో జర్నలిస్టులతోపాటు 560 మంది స్థలాలు చూపు పరిస్థితి లేకపోం యింది. కోర్టులు పరిష్కారం చేసేంతవరకు ఓపిగ్గా తిరిగామని ఇటీవలే ఆ సమస్య పరిష్కారం అయిందన్నారు. పేదల సొంతింటి కలను సాకారం చేయ డానికి సీయం జగన్ రాష్ట్రంలో 79వేల కోట్ల రూపాయలతో స్థలా లు కొని 32 లక్షల ఇళ్లు కట్టే మహాయజ్ఞాన్ని ప్రారంభించారని ఇప్పటికే 22 లక్షల ఇళ్ల నిర్మాణం ప్రారంభంకాగా 7 లక్షల ఇళ్లు పూర్తి అయ్యాయన్నారు. జగన్ ప్రభుత్వం ఇచ్చే స్థలాలను పక్కాగా రిజిస్ట్రేషన్ చేయించుకొనే, ఇతరులకు అమ్ముకొనే, బ్యాంకులో తాకట్టు పెట్టుకునే హక్కు కల్పించారని వివరించారు. సుదీర్ఘ కాలంగా స్థలాల కోసం వేచి చూస్తున్న వారికి దసరా పండుగ ముం దుగానే వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ జోగి వెంకటేష్, వైసీపీ పట్టణ అధ్యక్షులు ఏ.సి.ఎర్రి స్వామి, మండల అధ్యక్షులు బోయ సుంకన్న, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, సీనియర్ నాయకులు యం.అశోక్‌కుమార్, ఎస్.తిప్పయ్య, యం. బసవరాజు, బి.ఆసీఫ్, తదితరులు పాల్గొన్నారు.

17.72 ఎకరాల్లో స్థలాలు చూపేందుకు మార్గం:

తమకు నష్టపరిహారం ఎక్కువ కావాలని భూ యజమానులు అబ్దుల్ ఖాధర్ జిలానీ తదితరులు హై కోర్టులో వేసిన కేసును (డబ్ల్యూపీ 2914 ఆఫ్ 2019) ఈనెల 17వ తేదీన వారు ఉపసంహరించుకోవడంతో ఐదు సర్వే నంబర్లలోని 17.72 ఎకరాల్లో పట్టాలిచ్చి స్థలాలు చూపేందుకు మార్గం సుగుమం అయిందని తహశీల్దార్ జి.హరిప్రసాద్ వివరించారు. ఇందులో సర్వే నంబర్ 589-5లో 8 ఎకరాలు, 628-2 (628-డి)లో 3.5 ఎకరాలు, 603-ఎలో 1.56 ఎకరాలు, 603-ఎలో 1.55 ఎకరాలు, 603-ఎలో 3.11 ఎకరాలపైగల కేసు పరిష్కారం అయిందని ఈమేరకు ఉత్తర్వులు అందాయన్నారు. అయితే డబ్ల్యూ పీ 5736 ఆఫ్ 2020కు చెందిన కేసు (5.92 ఎకరాలు) ఇప్పటికీ కోర్టులో ఉందని ఈ కేసు విచారణ ఈనెల 30కు వాయిదా పడిందన్నారు. ఇందులో భూమి యజమానులు చింతమాని నరసింహులు, చింతమాని సుశీలమ్మ, ఎస్.సాజీదా, వి.మౌళాసాబ్‌లకు చెందిన 574-ఎలో 44 సెంట్లు, 577/బి2లో 3.35 ఎకరాలు, 575/ఎ/సిలో 1.55 ఎకరాలు, 574/ఎ/ఎలో 58 సెంట్లకు సంబంధించిన కేసు నడుస్తోందని తహశీల్దార్ వివరించారు.

ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడంలో ప్రభుత్వం విఫలమైంది

- ఎస్ఎస్‌యుఐ జిల్లా నాయకులు పుల్లలరేవు మంజునాథ్

మాట్లాడుతున్న ఎస్ఎస్‌యుఐ జిల్లా నాయకులు పుల్లలరేవు మంజునాథ్

రాప్తాడు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

స్థానిక రాప్తాడు మండలంలో మీడియా సమావేశంలో నిర్వహించిన ఎస్ఎస్‌యుఐ జిల్లా నాయకులు మంజునాథ్ ఈ సందర్భంగా మాట్లాడు తూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 2,35,794 ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలి గతంలో ఎన్నికల లబ్ది కోసం ప్రజా సంకల్ప యాత్ర సందర్భంగా వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పి ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని హామీలను గుర్తించినిరుద్యోగుల ఓట్లను మలుచుకుని గద్దెక్కిన జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ చేయకుండా కేవలం సచివా లయం ఉద్యోగాలతోనే ప్రభుత్వం వ్యవహారాన్ని నడిపిస్తున్నాడు. తప్ప మెగా డిఎస్సీ లేదు. పోలీసు ఉద్యోగాలు లేవు గ్రూప్ వన్ గ్రూప్ టు లాంటి ఉదో గ్యాలు కూడా లేకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల పైబడి నిరుద్యోగులు ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నారని జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి సంవత్సరం కూడా నూతన జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామనివెప్పడం జరిగింది కానీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇప్పటికీ కూడా కేవలం ఒక్కసారి మాత్రమే జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేసి అందులో డిఎస్సీ టీచర్ పోస్టులు పెట్టక పోవడం దారుణమని ఉఏద్యోగాలు కోసం ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులు ఆశలు అడియాశలు అయిన సందర్భంగా ఈ జిల్లాలో కొంత మంది నిరు ద్యోగులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మనోజ్, పవన్, మల్లికార్జున, మహేంద్ర, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్లను సన్మానించిన రాప్తాడు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి

జగనన్న సురక్ష కార్యక్రమంలోని దృశ్యం

రాప్తాడు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండలంలో గత 45 రోజులుగా విజయవంతంగా కొనసాగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నేటితో ముగియనుంది. క్యాంప్ శనివారం చివరి రోజులో భాగంగా మండల పరిధలోనే బండమీదపల్లి గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాప్తాడు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి హాజరై నారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆదేశాల మేరకు.. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులలో విశిష్ట సేవలు అందించిన డాక్టర్లకు, వైద్య సిబ్బందికి ఎంపిపి శాలువా కప్పి సన్మానించారు. ఈసందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.. మనిషికి ప్రాణం పోసేది దేవుడైతే.. ఆ మనిషి ప్రాణాన్ని కాపాడేది డాక్టర్ అని అన్నారు. వ్యాధులకు వైద్యం చేయడంతోపాటు రోగుల్లో మనోధైర్యంక ల్పించడంలో డాక్టర్ల పాత్ర అభినందనీయమని చెప్పుకొచ్చారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్‌లలో ప్రజలకు మీరు అందించిన సేవలు ఎప్పటికీ మరువలేము అని ఇదే విధంగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలి అని డాక్టర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సూర్యనారాయణ, బండమీదపల్లి సర్పంచు ఉమాపక్కిరప్పా, నోడల్ ఆఫీసర్ ఉమా మహేశ్ వరమ్మ, ఎ ంపిడిఓ సాల్మన్‌రాజ్, సచివాలయం సిబ్బంది, వాలెం టీర్లు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గుమ్మేపల్లి పంచాయితీ అభివృద్ధికి కృషి

- గ్రామ సర్పంచు దేగల లలితమ్మ

వీధిలైట్లు మరమ్మత్తు చేస్తున్న దృశ్యం

శింగనమల, అక్టోబర్ 21 ప్రభాతవార్త

గుమ్మేపల్లి పంచాయితీ అభివృద్ధి మా ధ్యేయమని గ్రామ సర్పంచు దేగల లలితమ్మ, అనంతపురం టిడిపి పార్లమెంట్ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి పేర్కొన్నారు. శనివారం పంచాయితీ పరిధిలోని గుమ్మేపల్లి, ఏకుల నాగేపల్లి గ్రామాల్లో దసరా పండుగ సందర్భంగా వీధిలైట్లు మరమ్మ త్తులు చేసి అవసరమైన చోట కొన్ని కొత్త లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే డ్రైనేజీని శుభ్రం చేయడం జరిగిందన్నారు.

జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం కోసం దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

సాంఘీక సంక్షేమ శాఖ జిఓ ఎంఎస్ నెంబర్ 58 ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లోని సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా బలహీనమైన/వెనుకబడిన వర్గాల అభ్యర్థులకు ప్రభుత్వం జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం అనే కొత్త పథకాన్ని ప్రవేశ పెట్టిందని సాంఘీక సంక్షేమ శాఖ జెడి మధుసూధన్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యుపిఎస్‌సి నిర్వహించే ప్రిలిమ్స్ అండ్ మెయిన్స్ పరీక్షల్లో అర్హత సాధించిన వారి కోసం నగదు ప్రోత్సాహకంగా ఆర్థిక సహాయం అందించడం కోసం ప్రిలిమినరీ పరీక్షల్లో అర్హత సాధజంచిన వారికి రూ.లక్ష ప్రోత్సాహకం, మెయిన్స్ పరీక్షలో అర్హత సాధించిన వారికి 50వేలు నగదు ప్రోత్సాహకం అందిస్తారన్నారు. 2023లో నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధజంచిన అర్హులైన అభ్యర్థులకు లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. అభ్యర్థులు ఆన్‌లైన్ పోర్టల్‌లో అందించిన వెబ్ లింగ్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తును నమోదు చేసి నింపాలన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.8 లక్షలకు మించకుండా ఉండాలన్నారు. పోర్టల్‌లో దరఖాస్తులను నమోదు చేసుకోవడానికి నవంబర్ 4వ తేది వరకు అవకాశం ఉందన్నారు.

నా మట్టి నా దేశం ద్వారా యువతలో దేశ భక్తిని పెంపొందించాలి

నా మట్టి నా దేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

నెహ్రూ యువ కేంద్రం అనంతపురం, పంచాయిత్‌రాజ్, రెవెన్యూ ఆఫీస్ బుక్కరాయసముద్రం వారి సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక వెలుగు ఆఫీస్‌లోని మీటింగ్ హాల్‌లో మేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిడిఓ కె.తేజోష్ణ, మండల రెవెన్యూ అధికారి రమాదేవి, ఐక్యరాజ్య సమితి అవార్డు గ్రహీత బిసాటి భరత్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్‌కుమార్, నెహ్రూ యువ కేంద్రం ప్రోగ్రాం ఇన్‌చార్జ్ జి.శ్రీనివాసులు వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ కె.మద్దిలేటి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విష్ణు ప్రియ, అనంతపురం అర్బన్ బ్యాంకు డైరెక్టర్ సుంకర రమేష్, నాగరాజు గుప్తా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకగా చేపట్టిన ప్రవేశ పెట్టిన మ ఏరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమం ద్వారా మట్టికి నమస్కారం వీరులకు వందనం పేరుతో గత మూడు నెలలుగా నా మట్టి నా భూమి అనే కార్యక్రమం ద్వారాప్రజల్లో జాతీయ భావాన్ని పెంపొందించి దేశ భక్తిని పెంచడం జరుగుతోందన్నారు.

వివాహ రిసెప్షన్‌కు హాజరైన మాజీ మంత్రి శమంతకమణి

వివాహ రిసెప్షన్‌తో మాజీ మంత్రి శమంతకమణి

శింగనమల, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలో టిడిపి నాయకుడు చిన్న అక్బర్ కుమార్తె భారతి వివా హ రిసెప్షన్‌కు శనివారం మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్సీ శమంతకమణి వైసి పి సీనియర్ నాయకులు అశోక్ హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.

వివాహ విందుకు హాజరైన దండు శ్రీనివాసులు :

మండలకేంద్రంలో టిడిపి నాయకుడు చిన్న అక్బర్ కుమార్తె భారతి వివాహ విందుకు శనివారం తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఆయన వెంట టిడిపి నేతలు సి.వెంకటేష, దాసరి గంగాధర్, సలకం చెరువు రాఘవరెడ్డి, మాజీ ఎంపిటిసి కుళ్లాయప్ప, ఎం.ఆదినారాయణ, గ్రామ క మిటీ అధ్యక్షుడు బండి వెంకటనారాయణబండి పరశురాం, బెస్త నారాయణస్వామి, అమర్‌నాథ్, కాయల సురేష్ యాదవ్, వడ్డే సుంకన , ఎం.ఎర్రిస్వామి, ఆ పార్టీ నాయకులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే ప్రభుత్వ వైద్యం

కార్యక్రమంలో పాల్గొన్న విప్ కాపు రామచంద్రారెడ్డి

గుమ్మగట్ట,అక్టోబర్ 21,ప్రభాతవార్త: ప్రజల చెంతకే ప్రభుత్వ వైద్యం అని రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని గలగల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిదిగా హాజరై,వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మునుపు ఎన్నడు లేని ప్రాధాన్యత పేదవారి వైద్యానికి ఇచ్చి ప్రజల చెంతకే కార్పోరేట్ లాంటి వైద్యం అందించాలని గ్రామ జచివాలయ వాలంటీర్లు,ఆశ వర్కర్లు,హెల్త్ కార్యదర్శులు సచివాలయ పరిధిలో ఇంటింటికి సందర్శించి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురించి హెల్త్ క్యాంపుల నిర్వహన గురించి,ఆరోగ్య సేవలు గురించి ప్రజలలో అవగాహన కల్పించి కుటుంబంలో ఏవరైనా ఆనారోగ్యంతో ఉన్నవారికి కావలసిన పరీక్షలు చికిత్సలను క్యాంప్ ప్రదేశంలో గర్భవతులకు,బాలింతలకు దీర్ఘకాలిక రూపులకు మాతా శిశు సంరక్షణ పోషకాహారా లోపం పిల్లల ఆనారోగ్య సమస్యలు ఉన్నవారికి మందులు సూచనలు,సలహాలు అందించి ప్రజల చెంతకే ప్రభుత్వ వైద్యం అందాలని ఉద్దేశ్యముతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది,అంతేకాకుండా దివంగత నేత వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకోని వచ్చి పేదల జీవితాల్లో వెలుగు నింపారని ఆయన ఆశయాలకు అనుగుణంగా మరో అడుగు ముందుకు వేసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకోచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భవణీ, సర్పంచ్ హేమ క్క,ఎంపిటిసి,తహ శీల్దార్ బ్రమ్మ య్య, ఎంపిడిఓ నరసిం హమూర్తి, వైద్యాధికారి రమేష్, బాలాజీ నాయక్‌లు, సిహెచ్ఓ మురళీధర్,మాధవ రెడ్డి,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బిటిసి గోవిందు,మాజీ జడ్పిటిసి వన్నప్ప,సర్పంచ్‌లు రమేష్, ఉమేష్, రాజేష్,కవితమ్మ, ఏఎన్ ఎఏ లు, ఆశా వర్కర్లు, వాలం టీర్లు,వైసిపి నాయ కులు సిద్ద ప్ప,మహబూబ్ బాషా, సురేష్, రామస్వామి,బేలోడు ఓబ న్నచాకలి నాగరాజు, తిప్పే స్వామి తదితరులు పాల్గొన్నారు.

పెరవలిలో జగనన్న ఆరోగ్య సురక్ష

మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి సుధారాణి

శింగనమల, అక్టోబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శనివారం మండల పరిధిలోని పెరవలి గ్రామ సచివాలయంలో నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేక అధికారి సుధారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ప్రజల వద్దకే వైద్య సేవలు అందించడం శుభ పరిణామం అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నిర్మలాకుమారి, ఈఓఆర్డి శివరామకృష్ణ, శ్రీనివాసులు, డాక్టర్‌ఫిర్దోష్, టిప్పు హుస్సేన్, కృష్ణమూర్తి, పంచాయితీ కార్యదర్శి ప్రసాద్‌గౌడ్, రామాంజినేయులు, ఎఎన్ఎంలు ఆశాబి, అనూష, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సామాజిక సాధికార బస్సుయాత్రను విజయవంతం చేయండి

- రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి

మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి

నార్పల రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వారికి చేసిన మేలును ప్రజలకు వివరించడానికి సామాజిక సాధికార బస్సుయాత్రకు ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజాప్ర తినిధులు, నాయ కులు, కార్యకర్తలతో శనివారం సమావేశాన్ని నిర్వ హించా రు. ఈ సందర్భ ంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ సామాజిక వర్గాలకు నామినేటెడ్ పదవుల్లో పెద్దపీట వేశారన్నారు. నియోజకవర్గంలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు పదవులు వచ్చాయన్నారు. ఈ ప్రభుత్వ హయా ంలో జరిగిన సామాజిక న్యాయంపై ప్రజలకు వివరించడానికి బస్సు యాత్ర లు చేపడుతున్నారన్నారు. రాష్ట్రంలో మూడు చోట్ల యాత్ర ప్రారంభ మవుతుందన్నారు. రాయలసీమకు సంబంధించి శింగనమల నియోజకవర్గం నుండి బస్సుయాత్ర వుంటుందన్నారు.

ఈ నెల 26వతేదీన బుక్కరాయ సముద్ర ంలో బహిరంగసభ వుంటుందన్నారు. నియోజకవర్గం నుండి వైసి పి నాయ కులు, కార్యకర్తలు, గృహసారథులు, ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున తరలి వచ్చి బహిరంగసభను విజయవంతం చేయాలన్నారు. నవంబర్ 1 నుండి ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్ర మం ప్రారంభ మవు తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డుచై ర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి, ఎంఎస్ఎంఇ రాష్ట్ర డైరెక్టర్ నిట్టూరు రఘునాథరెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, జెడ్‌పివైస్‌చై ర్‌పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ, మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, కార్య కర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నరసింహ సన్నిధిలో ప్రారంభమైన హరినామ సంకీర్తన కార్యక్రమం

అన్నమయ్య పీఠాధిపతి విజయ సుంకర స్వామీజి

కదిరి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

ఖాద్రి లక్ష్మినరసింహస్వామి దేవస్థానంలో శనివారం మొదటి రోజు హరినామ సంకీర్తన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి, పాలక మండలి చైర్మన్ గోపాలకృష్ణ ఆదేశాల మేరకు హరినామ సంకీర్తన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు అన్నమయ్య పీఠాధిపతి విజయ సుంకర స్వామీజి తెలిపారు.

నియోజకవర్గ పరిధిలోని భవన బృందాలన్నీ సంఘరితంగా పాల్గొని రోడ్డు భవనాల అతిథి గృహము నుంచి ప్రధాన జాతీయ రహదారుల మీదుగా ఎన్టీఆర్, అంబేద్కర్, పూల విగ్రహ కూడలిల రహదారిమార్గాన ఖాద్రి లక్ష్మినరసింహస్వామి దేవస్థానానికి భవన సంకీర్తనలతో ర్యాలీ నిర్వహించి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం హరినామ సంకీర్త కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈక ఆర్యక్రమంలో నియోజకవర్గ పరిధలోని పాలకమండలి సభ్యులు ఖాదర్బాదర్ శ్రీరాములు, మండలాల భజన బృందాలు మండల కన్వీనర్లు శంకర, నాగరాజు, ఆంజినేయులు, హనుమంతరెడ్డి, ఇతర భజన బృంద కమిటీ సభ్యులు పాల్గొ న్నారు. విజయశంకర్ స్వా మిజీ మాట్లాడు తూ.. సమా జంలో న్యాయం కను మరుగై అన్యాయం అధ ర్మం అభివృద్ధి అవుతూ ఉండ డంతో ధర్మం కనపడ కుండా కనుమరుగ వుతుందని భవిష్య త్తులో సమాజం పట్ల ఉన్న గౌరవ సంస్కారం పెద్దల నుం చి వస్తున్న ఆనవాయితీ కళాకారుల నైపుణ్యత కను మరుగై పోతుం దోనన్న బాధ అందరిలో కలచివేస్తుందని వాటిని అన్నింటినీ కలుపుకుని కాపా డుకో వాలంటే హరినామ సంకీ ర్తన సాధ్యమ వుతుందని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా దైవ భక్తి మార్గంలో నడిచి సమాజాన్ని మన సాంప్రదా యాన్ని కాపా డుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని ఆయన హితబోధించారు.

టిడిపి రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో బండారు శ్రావణిశ్రీ

నారాలోకేష్‌తో బండారు శ్రావణిశ్రీ

మాజీ మంత్రి కొల్లు రవీంద్రతో మాట్లాడుతున్న బండారు శ్రావణిశ్రీ

శింగనమల, అక్టోబర్ 21 ప్రభాతవార్త

జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి విస్తృతస్థాయి సమావేశంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె నారా లోకేష్‌తో కాసేపు మాట్లాడారు. అనంతరం మాజీ మంత్రి కొల్లు రవీంద్రతో మాట్లాడారు.

ప్రతి పల్లెకు